క్లుప్తంగా

సిమెంట్ బెంచీల వితరణ



కందనూలు: పట్టణంలోని జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ బాలికల అనాథ ఆశ్రమానికి క్లాస్ మేట్ క్లబ్ సభ్యులు మంగళవారం ఎనిమిది సిమెంట్ బెంచీలను వితరణ చేశారు. సామాజిక సేవలో భాగంగా బెంచీలను ఏర్పాటు చేసినట్లు క్లబ్ ప్రతినిధులు వాసలక్ష్మి, రాఘవేందర్ పేర్కొన్నారు. నాగం చంద్రమోహన్ రెడ్డి, బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

ఆలిండియా కబడ్డీ పోటీలకు పీఈటీ ఎంపిక


వినయ్‌కుమార్‌గౌడ్

కొల్లాపూర్(పెద్దకొత్తపల్లి): మండలంలోని వెనచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న వినయ్‌కుమార్‌గౌడ్ ఆలిండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ ఫైనల్ సెలెక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో ఆల్ ఇండియా సివిల్ సర్వీసు ఎంప్లాయిస్ 2023–24వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికచేశారు. న్యూఢిల్లీలో త్యాగరాజన్ స్టేడియంలో ఈ నెల 20 వరకు జరిగే ఆల్‌ఇండియా సివిల్ సర్వీసు జాతీయ కబడ్డీ పోటీలు, రాష్ట్ర సివిల్ ఎంప్లాయిస్ పురుషుల కబడ్డీ పోటీలో పాల్గొననున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కొల్లాపూర్(పెద్దకొత్తపల్లి): మారేడుమాందిన్నె గ్రామానికి చెందిన వజ్రాల దస్తగిరి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బాధిత కుటుంబానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్‌రెడ్డి సమకూర్చిన రూ.15 వేలను మంగళవారం సర్పంచ్ గన్నోజు సునీతకృష్ణమాచారి అందజేశారు. కార్యక్రమంలో గాల్‌రెడ్డి, బాలయ్య, నారాయణ, నిరంజన్, మహేష్, శివ, రేణయ్య, జగన్, సాయిబాబు ఉన్నారు.

శాలివాహన సంఘం కమిటీ ఎన్నిక


తెలకపల్లి: మండల కేంద్రంలోని శివాలయం ఆలయ ఆవరణలో మంగళవారం శాలివాహన గ్రామ కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా గుండూరు శ్యాం, ప్రధాన కార్యదర్శి జి నారాయణ, సహాయ కార్యదర్శిగా యుగేందర్, వెంకటయ్య, చిన్నయ్య, ఉపాధ్యక్షుడిగా అర్జున్, కోశాధికారిగా శ్రీశైలం, రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శాలివాహన వృత్తిదారులు నిరంజన్, పర్వతాలు భక్తతుకారం, ఆనంద్, కిరణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలకు రూ. 2లక్షల విరాళం



అచ్చంపేట రూరల్: దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల నిర్వహణకు ఓ భక్తుడు రూ.2 లక్షల విరాళం అందించారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, ఉప్పునుంతల మండలం కాంసానిపల్లిలో నిర్వహించే దుర్గామాత ఉత్సవాలకు గ్రామానికి చెందిన తిరుమల కన్‌స్ట్రక్షన్ యజమాని పోల సాయిబాబు రూ. 2లక్షల విరాళం అందజేశారు. కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయ కమిటీ అధ్యక్షుడు శేఖర్, బాల్‌రాజు, చంద్రకుమార్, శ్రీనివాసులు, కర్ణస్వామి, నర్సింహారావు, వినోద్ పాల్గొన్నారు.

ఎరువులు, పంటలపై అవగాహన



తెలకపల్లి: మండలంలోని రాకొండలో మంగళవారం రాజేంద్రనగ్ కేవీకే పాలెం వ్యవసాయ కళాశాల రావేఫ్ విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. జీవన ఎరువుల ప్రాధాన్యం, వినియోగం పద్ధతులను వివరించారు. రోజురోజుకు పశువుల సంతతి తగ్గుతోందని దీంతో ఎరువులు దొరకడం కష్టంగా మారుతోందన్నారు. దీంతో భూసారం తగ్గిపోతుందన్నారు. ప్రత్యామ్నాయంగా భూమిలో సూక్ష్మజీవులను పెంచడానికి జీవన ఎరువులు ట్రైకోడర్మా ఎంతో లబ్ధి చేస్తాయని సూచించారు. రైతు ఏఏ పొలాలలో ఏ పంటలు సాగు చేయాలో వివరించారు. ఎలాంటి మందులు పిచికారి చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు శివశ్రావణి, నర్మద, నాగవర్ష, సుమాంజలి, అమృత, రైతులు పాల్గొన్నారు.


తెలకపల్లిలో..


ఉప్పునుంతల మండలం కాంసానిపల్లిలో..


పెంట్లవెల్లి మండలం జటప్రోల్‌లో

జగన్మాతా.. నమో నమః

కందనూలు: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడోరోజు మంగళవారం జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనం ఇచ్చారు. ఉత్సవ కమిటీ స్వర్ణ భారతి కళానిలయం కల్వకుర్తి ఆధ్వర్యంలో మహిషాసుర మర్దిని నృత్య రూపకం నిర్వహించారు.

అచ్చంపేట/రూరల్: పట్టణంలోని ఉమామహేశ్వర క్షేత్రం, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం, భ్రమరాంబ ఆలయం, భక్త మార్కండేయ ఆలయం, ఆంజనేయ, అయ్యప్పస్వామి దేవాలయం, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారు అన్నపూర్ణదేవి, గాయత్రీదేవి, లలితాదేవిగా అలంకరించారు. వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో మహిళా భక్తులు అమ్మవారికి 151 రకాల తీపి వంటకాలను తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని వాసవీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవీగా అలంకరించారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వెల్‌బేబిషో నిర్వహించారు. విజేతలకు ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు విజేతలకు బహుమతులను అందజేశారు.


కల్వకుర్తి అన్నపూర్ణాదేవీగా దర్శనం ఇస్తున్న అమ్మవారు

అమ్రాబాద్: మండల కేంద్రంలోని అమరేశ్వరాలయం, కుమ్మరోనిపల్లి, జంగంరెడ్డిపల్లి, పదరలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

కొల్లాపూర్(పెంట్లవెల్లి): మండలంలోని జటప్రోల్‌లో దుర్గామాతకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కొల్లాపూర్: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో అమ్మవారికి గజలక్ష్మి రూపంలో కొలిచారు. వరిదేలలోని శమీ వృక్షం వద్ద అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో అమ్మవారిని ఏర్పాటు చేసిన మండపాల ఎదుట మహిళలు బతుకమ్మలు ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

లింగాల: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు.


అచ్చంపేటలో అమ్మవారికి 151 రకాల తీపి వంటకాలను నైవేద్యంగా పెట్టిన భక్తులు

వెల్దండ: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఉప్పునుంతల: వివిధ గ్రామాల్లో దుర్గామాతను అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కొల్లాపూర్(కోడేరు): మండల కేంద్రంలోని ఉమామహేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణదేవీగా అలంకరించి కుంకుమార్చన, బిల్వార్చన, తదితర ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి, భ్రమరాంబిక దేవాలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చింది.


కొల్లాపూర్‌లో..


అమ్రాబాద్‌లో


తాడూరులో..


లింగాలలో..

కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి

వెల్దండ: కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమ పథకాలను అందించి ప్రజలను ఆర్థికంగా ఎదిగేలా సీఎం కేసీఆర్ పాటుపడ్డారన్నారు. ఏవీఆర్ గార్డెన్‌లో బుధవారం నిర్వహించే కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ గ్రామ, మండల స్థాయి సమన్వయ సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూపతిరెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్‌రావు, రామకృష్ణ, గోరటి శ్రీనువాసులు, మైసయ్య, నాయకులు బాలమీయ్య, కడారికృష్ణయ్య, నిరంజన్, దేవేందర్, శేఖర్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆర్టీసీపై ప్రజలకు విశ్వాసం

కల్వకుర్తి టౌన్: ఆర్టీసీని ప్రజలు నమ్మకంతో ఆదరిస్తున్నారని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని కల్వకుర్తి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో పరిధిలో ప్రమాద రహిత అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. సెప్టెంబర్ నెలలో ప్రతిభ కనపరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు ఆమె అందజేశారు. ఎంవీఐ రాంబాబు మాట్లాడుతూ డ్రైవర్లకు ఏకాగ్రత అవసరమన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీకాంత్, ఎస్టీఐ శ్వేత, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం ప్రమాద రహిత దినోత్సవం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు అవార్డులు అందజేశారు. డ్రైవర్ అఖిల్‌పాషాకు ప్రగతి చక్రం పురస్కారం దక్కింది. కార్యక్రమంలో డిపో ఇన్‌చార్జ్ మేనేజర్ బాలసరస్వతి, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు భరత్‌రావు, ఏఎంఎఫ్ రంజిత్‌కుమార్, ఆర్టీసీ ఉద్యోగులు గోవర్ధన్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, శ్రీనివాసులు ,ఖాజా, సాయన్న, ప్రవీణ్, మురళీకృష్ణ తదితరులున్నారు.


ఉత్తమ ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జడ్జి శ్రీదేవి, ఎంవీఐ రాంబాబు

ప్రవల్లిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే



మన్ననూర్: నిరుద్యోగి ప్రవల్లిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఆరోపించారు. మంగళవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తరుచుగా పేపర్ లీకేజీలు, పరీక్షలు వాయిదా వేయడం ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమన్నారు. గ్రూప్ పరీక్షలు వాయిదాతో నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్యలకు పాల్పడితే ప్రేమ వ్యవహారానికి ముడిపెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రేమ వ్యవహారంతోనే ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుందని మంత్రి కేటీఆర్ బాధ్యత లేకుండా ప్రకటన చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ ప్రణీత, శోభ, సుజాత, బాలమణి, సంధ్య, పద్మ పాల్గొన్నారు.

కూలీల హక్కుల పరిరక్షణకు సమగ్ర చట్టం తేవాలి



తెలకపల్లి: కూలీల హక్కుల పరిరక్షణకు సమగ్ర చట్టం తేవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలోని యోగాభవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసేందుకు యత్నిస్తుందని ఆరోపించారు. ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ.600లు చెల్లించాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చింత ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి నర్సింహ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోపస్ లక్ష్మణ్, నందిపేట భాస్కర్, వివిధ మండలాలకు సంబంధించిన కూలీలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం: కేసు నమోదు

బల్మూర్: మండలంలోని బాణాల గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన బాలిక ఈనెల 13 నుంచి ఇంటి నుంచి వెళ్లింది. ఎంతకీ తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బాలిక తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పశుసంపదను కాపాడుకుందాం



వెల్దండ: పశుసంపదను కాపాడుకుందామని పశువైద్య అధికారి శ్యామ్‌సుందర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని భర్కత్‌పల్లిలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయానికి అనుసంధానంగా పాడిపరిశ్రమ ఎంచుకోవడం అభినందనీయమన్నారు. పాడి ఆవులకు, గేదెలకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. గాలికుంటు నివారణ, ముద్దచర్మ వ్యాధి నివారణకు మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, రియాజుద్దీన్, వెంకన్న, గోపాలమిత్ర లక్ష్మయ్య, బాలు, సాయిబాబా, మొగులయ్య, విజయేందర్, నరసింహ, తదితరులు ఉన్నారు.

ఆకస్మిక తనిఖీ



వెల్దండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా నోడల్ అఫీసర్ వెంకటరమణ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతేడాదిలో కళాశాలల్లో తక్కువ శాతం ఫలితాలు రావడంతో ఈ విద్యాసంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలన్నారు. అనంతరం సలహాలు, సూచనలను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, సిబ్బంది విజయలక్ష్మి, శివప్రసాద్, ప్రవీణా, తిరుపతయ్య ఉన్నారు.

బెల్లం పానకం పారబోత

కొల్లాపూర్(కోడేరు): మండలంలోని గుండ్యావాల్యానాయక్ తండా, సింగాయిపల్లి తండాలో మంగళవారం ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 600 లీటర్ల బెల్లం పానకం, 11 లీటర్ల సారాను గుర్తించి పారబోశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఉప్పునుంతల: మండలంలోని గుట్టమీది తండాకు చెందిన సభావత్‌మోహన్ సారా తరలిస్తుండగా తండా స్టేజీ వద్ద మంగళవారం పోలీసులకు పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి ఆరు లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ అంజయ్య తెలిపారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ఊర్కొండ: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను మంగళవారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ఎస్ఐ లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం మిడ్జిల్ మండలంలోని దుందుబీ వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ముచ్చర్ల పల్లి గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఉర్కొండ మండలంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారిపై టిప్పర్‌ను గుర్తించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


పాపగల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రమీల


ఊర్కొండ మండలం మాదారంలో పోలింగ్ కేంద్రం వద్ద సీఐ, ఎస్ఐ

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఇంద్రకల్, పాపగల్, శిర్సవాడ, ఐతోల్ గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ప్రమీల, సూపర్‌వైజర్ శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పోలింగ్ బూతుల నిర్వహణ, కేంద్రాలలో వసతులు, విద్యుత్, తాగునీటి సౌకర్యం వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ అధికారులకు సూచించారు.

ఊర్కొండ: మండలంలోని మాదారంలో పోలింగ్ కేంద్రాలను మంగళవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు, ఉర్కొండ ఎస్ఐ లెనిన్‌తో కలిసి పరిశీలించారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని తెలిపారు. ఎవరైనా చట్ట విరుద్ధంగ వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రూ.20 వేలు ఆర్థికసాయం

లింగాల: మండల కేంద్రానికి చెందిన తిప్పరాజు తిరుపతయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బీసీ ఐక్య వేదిక సంఘం సభ్యులు రూ.20 వేలు అందజేసి ఉదారత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఉప్పరి శివ, బీసీ ఐక్య వేదిక సంఘం అధ్యక్షుడు రాజలయ్య యాదవ్, యాదయ్య, శ్రీను, జాని, తిరుపతయ్య, రవి, కృష్ణ, శివ, వెంకటేష్, నర్సింహ్మ పాల్గొన్నారు.

బీజేపీతోనే ఉపాధి



కొల్లాపూర్(పెద్దకొత్తపల్లి): బీజేపీతోనే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యేల్లేని సుధాకర్‌రావు అన్నారు. మంగళవారం పెద్దకార్పాములో యువత భరోసా యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో యువతను మద్యం బానిసలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బీమేష్, ఉపాధ్యక్షుడు మెరుగురాజు లింగస్వామి, శివ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హామీలు నమ్మొద్దు

కొల్లాపూర్(పెంట్లవెల్లి): బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలను మాయ మాటలతో మభ్య పెడుతున్నారన్నారు. కొల్లాపూర్‌లో జూపల్లికృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపినాయక్, కోట్ల సురేందర్‌గౌడ్, రామన్‌గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

లింగాల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ లింగమ్మ, ఎంపీడీఓ గీతాంజలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల, బొల్లంపల్లి, రాచూర్, చంద్రాయన్‌పల్లి తదితర గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో ఆకర్శితులపై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్‌ఎంపీపీలు ఐజాక్, సాంబయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ పర్వతాలు, లింగంముదిరాజ్, నాయకులు శివరాజ్‌గౌడ్, రమేష్, జంగయ్య, నాగయ్య, రమేష్, చందర్, తదితరులు ఉన్నారు.

రైతుల బయోమెట్రిక్ తప్పనిసరి

బిజినేపల్లి: వానాకాలంలో పండించిన పంటలను విక్రయించాలంటే రైతుల బయోమెట్రిక్ తప్పనిసరి అని ఏఓ కమల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తిమ్మాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీసీఐలో మద్దతు ధరకు పంటల విక్రయాలకు ఆధార్‌కార్డు ప్రమాణీకరణ (వేలిముద్రలు) తప్పనిసరి అని పేర్కొన్నారు. లేనిపక్షంలో ఆధార్‌కార్డు ఓటీపీ తప్పకుండా నమోదు చేయాలని వివరించారు. ప్రమాణీకరణ లేకుంటే పత్తి కొనుగోళ్లు తిరస్కరిస్తామని పేర్కొన్నారు.

వేరుశనగకు సస్యరక్షణ చర్యలు

లింగాల: యాసంగిలో సాగుచేసిన వేరుశనగ పంట చీడపీడల బారిన పడకుండా సస్యరక్షణ చర్యలు తీసుకుంటునట్లు ఏఓ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జీల్గుపల్లి శివారులో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటను ఆయన పరిశీలించారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ మండలంలో 3,200 ఎకరాలలో వేరుశనగ పంటను సాగుచేశారని తెలిపారు. ప్రస్తుతం పంటకు ఆకుముడత పురుగు, వేరు కుళ్లు తెగులు ఆశించి పంటకు నష్టం కలిగిస్తుందని వివరించారు. అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని కోరారు.